ChimataMusic.com

# ఈ కోవెల నీకై వెలిసింది..

**చిత్రం: అండమాన్ అమ్మాయి (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

ఈ కోవెల నీకై వెలిసిందీ..

ఈ వాకిలి నీకై తెరిచింది..

రా దేవీ.. తరలిరా.. నా దేవీ తరలిరా!!

ఈ కోవెల నీకై వెలిసిందీ..

ఈ వాకిలి నీకై తెరిచింది..

రా స్వామీ.. తరలిరా.. నా స్వామీ.. తరలిరా!!

**చరణం 1:**

దేవత గుడిలో లేకున్నా.. దీపం పెడుతూ వున్నాను..

దేవత గుడిలో లేకున్నా.. దీపం పెడుతూ వున్నాను..

తిరునాళ్ళెపుడో రాక తప్పదని తేరులు సిద్ధం చేశాను!!

దేవుడు వస్తాడని రోజూ.. పూవులు ఏరి తెస్తున్నాను..
దేవుడు వస్తాడని రోజూ.. పూవులు ఏరి తెస్తున్నాను
రేపటి కోసం చీకటి మూసిన తూరుపులాగా వున్నాను!!
తూరుపులాగా వున్నాను!!

ఈ కోవెల నీకై వెలిసిందీ..
ఈ వాకిలి నీకై తెరిచింది!!

## చరణం 2:

నీరు వచ్చే.. ఏరు వచ్చే.. ఏరు దాటే ఓడ వచ్చే..
నీరు వచ్చే.. ఏరు వచ్చే.. ఏరు దాటే ఓడ వచ్చే..
ఓడ నడిపే తోడు దొరికే.. ఒడ్డు చేరే రోజు వచ్చే!!

ఓడ చేరే రేవు వచ్చే.. నీడ చూపే దేవుడొచ్చే..
ఓడ చేరే రేవు వచ్చే.. నీడ చూపే దేవుడొచ్చే
రేవులోకి చేరేలోగా దేవుడేదో అడ్డు వేసే!!
ఆ దేవుడేదో అడ్డు వేసే!!

ఈ కోవెల నీకై వెలిసిందీ..
ఈ వాకిలి నీకై తెరిచింది..
రా దేవీ.. తరలిరా.. నా స్వామీ తరలిరా!!
రా దేవీ.. తరలిరా.. నా స్వామీ తరలిరా!!